పార్లమెంట్ ప్రారంభోత్సవ బహిష్కరణ

న్యూఢిల్లీ : పార్లమెంట్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మమత బెనర్జీకి చెందిన టిఎంసి, కేజ్రీవాల్ పార్టీ ఆప్‌లు హాజరుకావడం లేదు. ఈ నెల 28న ప్రధాని మోడీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తారు. ఇందుకు ఏర్పాట్లు జరిగాయి. తాము ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తొలుత టిఎంసి తెలుపగాదీనిని అనుసరిస్తూ ఆప్ నిర్ణయానికి వచ్చింది.

పబ్లిక్ నోటీస్

నేను ద్వారకానాథ్ రాజోలి తండ్రి నరసింహయ్య శెట్టి, చిరునామా: 1-210/1, వినాయక్ నగర్, కాలనీ-2, మేడ్చల్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501401. నా పాన్ కార్డ్‌లో పేరు రాజోలి ద్వారకానాథ్ రాయచూర్ మరియు చంబల్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీలో నా పేరు ద్వారకానాథ్ రాజోలి అని నమోదించబడినది. కంపెనీ షేర్ల వివరాలు ఇలా ఉన్నాయి: ఫోలియో నెంబర్-E0010111, సర్టిఫికెట్ నెంబర్స్-2037338-2037347, డిస్టింక్టివ్ నెంబర్స్-331000051-331001050, టోటల్ షేర్స్-1000. చెప్పిన షేర్ల వివరాలు నా పేరుపీద ఉన్నాయి. అలాగే పైన చెప్పిన నా దాఖలతిల పేర్లు ఒకటే అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

యూనియన్ బ్యాంక్ Union Bank of India | **అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం.249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, ఎస్ ఆర్ నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్- 500038.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది : 01.08.2019** ప్రకారము **రుణగ్రహీత/ తనఖాదారు : మెస్సర్స్ రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్ మరియు ప్రొప్రైటర్ : లేట్ శ్రీ మంచాల రాఘవేంద్ర & అతని చట్టబద్ధ వారసులు శ్రీమతి మంచాల ఉమారాణి & శ్రీ మంచాల నాగదీప్ మరియు హామీదారు : శ్రీ మంచాల నగేష్ కుమార్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.2,84,45,407.50/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల ఏడు మరియు పైసలు యాభై మాత్రమే)**లను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత పూర్తి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు ఈ రోజు అనగా **2023 మే, 20వ తేదిన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవల్సిన బకాయి మొత్తం తేది : 31.07.2019 నాటికి **రూ.2,84,45,407.50/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై నాలుగు లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల ఏడు మరియు పైసలు యాభై మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ : శ్రీ మంచాల రాఘవేంద్రకు చెందిన, హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియా, తిరుమలగిరి గ్రామంలోని రెవెన్యూ నం. 55 (జిఎల్‌ఆర్ సర్వే నం. 368లోని భాగము)లో కలిగి ఉండి హైదరాబాద్, మెస్సర్స్ చంద్రగిరి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ యొక్క లేఅవుట్ ప్రకారం 2128 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 2128 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు మరియు 2128 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తు కలిగిన 271.7 చ.మీ.లకు సమానమైన 325 చ.గ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నం. 39లోని నివాస భవనము యావదాస్తి.
సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నం. 40, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం. 38.

తేది : 20.05.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ASREC (INDIA) LIMITED
ASREC (India) Limited
నమోదిత కార్యాలయం : సాలిటైర్ కార్పొరేట్ పార్క్, భవనం నెం.2, యూనిట్ నెం.201-202ఎ & 200-202బి, గ్రౌండ్‌ఫ్లోర్, అంధేరి, ఘట్కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (తూ), ముంబయి-400093.
బ్రాంచ్ కార్యాలయం : M/s. ASREC (India) Ltd. 5-8-351 & 355, యూనిట్ నెం.907, రాఘవరత్న టవర్స్, అబిడ్స్, హైదరాబాద్- 500001.

స్థిరాస్తి యొక్క ఇ-వేలము అమ్మకము కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదువబడుతూ రూల్ 8(6) క్రింద ASREC (India) Ltd వారు సెక్యూరిటైజేషన్ అండ్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇకమీదట "ASREC"గా వ్యవహరించబడును) మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పోస్ట్ మెర్జెర్) వద్ద అమలు చేయబడిన తేది: 31.03.2015తో గల అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం మెస్సర్స్ మణిధారి స్టెయిన్‌లెస్ వైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పోస్ట్ మెర్జెర్) వారి అధీకృత అధికారి సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద 26.03.2014న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం రుణగ్రహీత **1) మెస్సర్స్ మణిధారి స్టెయిన్‌లెస్ వైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) మరియు** మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ మరియు హామీదారులు, డైరెక్టరు/హామీదారులు మరియు తనఖాదారుల యొక్క చట్టబద్ధ వారసులు అయిన **2) శ్రీ పవన్ రాజ్ ఎస్ కనుగో, 3) శ్రీమతి లలిత ఎస్ కనుగో, 4) శ్రీ బాబులాల్ దోషి, 5) శ్రీమతి ప్రీతి దేవి, 6) శ్రీమతి ప్రీతి అనిల్ గాంధీ మరియు 7) శ్రీ అనిల్ కె. గాంధీ** వారిని బకాయి మొత్తం : తేది: 17.09.2014 నాటికి **రూ.23,23,17,393.39 (రూపాయలు ఇరవై మూడు కోట్ల ఇరవై మూడు లక్షల పదిహేడు వేల మూడు వందల తొంభై మూడు మరియు పైసలు మూడు తొమ్మిది మాత్రమే)** మరియు మెస్సర్స్ **మణిధారి స్టెయిన్‌లెస్ వైర్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పోస్ట్ మెర్జెర్) వారిచే మంజూరైన అడ్వాన్సులకు సంబంధించి ఇంతకముందే చెల్లింపులు చేయబడిన యొక్క క్రెడిట్స్ ఇచ్చిన తరువాత ఆఖరి చెల్లింపు తేది వరకు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు వగైరాలతో 60 రోజుల నిర్దిత కాలవ్యవధిలోగా చెల్లించవల్సిందిగా కోరడమైనది.
కాని రుణగ్రహీత/హామీదారులు/ చట్టబద్ధవారసులు/ తనఖాదారులు అరవై రోజుల నిర్దిత కాలవ్యవధిలోగా సదరు డిమాండ్ నోటీసు ప్రకారం పూర్తి బకాయిలను చెల్లించుటలో విఫలమైనారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీస్ (ఇంటరెస్ట్) రూల్స్, 2002తో చదువబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ షెడ్యూల్‌లో మరింత స్పష్టముగా తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పోస్ట్ మెర్జెర్) వారి అధీకృత అధికారి 07.06.2014న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. రుణము సేకరణ తరువాత మరియు 31.03.2015 తేది గల సదరు అసైన్‌మెంట్ ఒప్పందం క్రింద **మెస్సర్స్ మణిధారి స్టెయిన్‌లెస్ వైర్స్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సదరు ఖాతాలో ఉన్న సెక్యూరిటీలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అసైనర్ (ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - పోస్ట్ మెర్జెర్) వారి అధీకృత అధికారి ద్వారా **ASREC** (అసైనీ) వారికి అప్పగించినారు.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు, ప్రత్యేకించి డైరెక్టర్(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేడమేమనగా బకాయిల వసూల కొరకు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించెటకు అధీకృత అధికారి ఉద్దేశించినారు మరియు కావున సెక్యూర్డ్ ఆస్తుల కొనుగోలు కొరకు సీలు వేసిన కవరులో టెండర్లు/బిడ్లు కోరబడుతున్నవి. అస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలానే, అక్కడ ఏది ఉంటే అది" "ఎటువంటి రీకోర్స్ లేని ప్రాతిపదికన" 14.06.2023 (అమ్మకం/వేలం తేది)**న విక్రయించబడును.

రూ.లక్షలలో

లాట్ నెం.	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ	రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల విలువ
1	1) రంగారెడ్డి జిల్లా, ఎస్‌విసిఐ జీడిమెట్ల వద్ద ఉన్న సర్వే నెం.294 భాగము, 300 ద్వారా కవర్ చేసిన ఫ్లాట్ నెం.లు: 27బి, 27సి భాగము మరియు 28 భాగములో 308.38 చ.గ.ల విస్తీర్ణం గల పారిశ్రామిక భూమి యావదాస్తి, కంపెనీ పేరున కలదు. 2) రంగారెడ్డి జిల్లా, జీడిమెట్ల, పేజ్-5, ఐడిఎ వద్ద 1474.30 చ.గ.ల విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.లు : 137 & 138లో లీజ్ హోల్డ్ ఇంటరెస్ట్ భూమి.	330.00	33.00	1.00
2	ప్లాంట్ మెషినరీ ధర	20.00	2.00	0.50
	మొత్తం	350.00	35.00	

రెండు లాట్ల కొరకు బిడ్డింగ్ వేసిన బిడ్డర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
అమ్మకం/వేలం యొక్క నివివరమైన నియమ నిబంధనల కొరకు **ASREC (India) Ltd** సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.asrecindia.co.in**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రెఫెర్ చేయగలరు.

అమ్మకం యొక్క నియమ నిబంధనలు

1) ఇ-వేలం **14.06.2023**న **ఉ. 11.00 గంటల నుండి మ. 01.30 గంటల** వరకు అమ్మకం పూర్తి అయ్యేంత వరకు ప్రతిసారి **5 నిమిషాల** అపరిమిత ఆటో సమయం పొడిగింపుతో నిర్వహించబడుతుంది. **2)** సదరు ఇ-వేలం ASREC's వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ **సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** (మెస్సర్స్ **సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌పోర్టల్) ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ క్రింద నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకము యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు పత్రము వెబ్‌సైట్లు **www.asrecindia.co.in** మరియు **https://www.bankeauctions.com**లలో లభించును. బిడ్డాౌసిక బిడ్డర్లు వ్యాలిడ్ ఇ-మెయిల్ చిరునామా కలిగియుండవలెను. **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్-శ్రీ భవిక్ పాండ్యా, మొబైల్: +918866682937, హెల్ప్‌లైన్ నం. (+91-124-4302020/21/22, +91-7291981124/1125/1126), ఇ-మెయిల్: gujarat@c1india.com, support@bankeauctions.com**ను సంప్రదించవలెను. **3)** జాబితాలో గల బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌ను సర్వీస్‌ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేయుదురు మరియు బిడ్డర్లకు వారి యూజర్‌ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఇ-మెయిల్ ద్వారా తెలియజేయుదురు బిడ్డర్లకు ఇ-వేలంపై అవసరమైన శిక్షణను ఉచితముగా ఏర్పాటు చేయుదురు. ఇందుకు సంబంధించి సర్వీస్ ప్రొవైడర్‌లో ఏర్పడు ఏవైన వైఫల్యములు/ఫెయిలూర్లు లేదా నెట్‌వర్క్ అంతరాయమునకు ASREC వారు లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి అంతరాయములు ఏర్పడకుండా బిడ్డర్లు అన్ని అవసరమైన ఏర్పాట్లతో పాటు ప్రత్యామ్నాయముగా పవర్ బ్యాకప్ మొ॥గు॥ వంటివి ఏర్పాటుచేసుకోవలసిందిగా కోరడమైనది. **4)** సదరు అమ్మకము **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన రికోర్స్ వర్తించే కాకుండా నిర్వహించబడును. **5)** ఇచ్చట తెలిపిన వివరములు అధీకృత అధికారికి తెలిసిన సమాచారము, నమ్ముకం మరియు రికార్డుల పై ఆధారపడి తెలిపెను. ఏవైన తప్పిదములు, అసంబద్ధతలు లేదా తీసివేతలకు అధీకృత అధికారి బాధ్యత వహించరు. అయినప్పటికీ బిడ్డాౌసిక బిడ్డరు వారి బిడ్డ దాఖలకు పూర్వమే ప్రభావితమగు క్లయిములు/హక్కులు/బకాయిలు మరియు వేలమకు సిద్ధం చేసిన ఆస్తి యొక్క టైటిల్, రుణముకు సంబంధించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. ఇ-వేలం ప్రకటనపై **ASREC** వారు ఎటువంటి వాటికి కట్టుబడినట్లుగా భావించవలెను మరియు ఎటువంటి వినతులకు తావు లేదు. **ASREC**కి తెలిసి లేదా తెలియని ప్రస్తుతమున్న అన్ని రుణములతో ఆస్తిని అమ్ముబడును. ఏవైన థర్డ్ పార్టీ క్లయిములు/హక్కులు/ సందర్భనలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. **6)** సదరు ఆస్తిని రిజర్వు ధరకు తగ్గకుండా అమ్ముబడును మరియు సదరు అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ASREC ఖరారుకు లోబడియుండును. టెండరు పత్రములో తెలిపినట్లు సూచించిన ఫార్మాట్‌లో బిడ్డను **మెస్సర్స్ ASREC (ఇండియా) లిమిటెడ్, సాలిటైర్ కార్పొరేట్ పార్క్, బిల్డింగ్ నం. 2, యూనిట్ నం. 201-202ఎ & 200-202బి, గ్రౌండ్ ఫ్లోర్, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (తూర్పు), ముంబయి-400093, ఫోన్ నం.: 022-61387000** యొక్క అధీకృత అధికారికి లేదా మెస్సర్స్ ASREC (ఇండియా) లిమిటెడ్, యూనిట్ నం. 907, రాఘవరత్న టవర్స్, అబిడ్స్, హైదరాబాద్-400001, **ఫోన్ నం.: 040 23204151** యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయవలెను లేదా ఇ-మెయిల్: golu.apparao@asrecindia.co.in ద్వారా దాఖలు చేయవచ్చును. బిడ్డు ఫారము దాఖలు కొరకు ఆఖరి తేది: 13.06.2023న సా. 04.00 గంటలకు. ఏకారణము చేతనైనను బిడ్డు ఫారము లేదా ధరావత్తు గడువు తేదీ తరువాత అందుకున్నచో వాటిని అనుమతించబడరు. ధరావత్తు లేని బిడ్డును నిర్ద్వందముగా తిరస్కరించబడును. **7)** అట్టి ధరావత్తు సొమ్మును RTGS/NEFT Fund Transfer. డీడీ/పే ఆర్డర్ రూపములో ముంబయి వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా ASRNEC PS-29/2014-15 ట్రస్ట్‌కు జమచేయవలెను. విజేతకాని బిడ్డరకు ఎటువంటి వడ్డీ లేకుండా వాటిని తిరిగి చెల్లించబడును. **8)** ధరావత్తు సొమ్ము (ఇఎండి)ని అమ్ముకము ఖరారులో భాగముగా విజేత బిడ్డరుకు తగ్గించబడును. అదే విధముగా విజేతకాని బిడ్డర్లకు అట్టి ధరావత్తును తిరిగి చెల్లించబడును. కాని అట్టి ఇఎండిపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. కావున బిడ్డర్లు సరియైన విధానములో మరియు త్వరితగతిన పొందుటకు ఇఎండి పొందుటకు వారి బ్యాంకు ఖాతా వివరములను పొందువరచవలెయునని కోరడమైనది. **9)** విజేత బిడ్డరు వెంటనే అనగా అదే రోజున లేదా మరుసటి పని దినమునకు మించకుండా అమ్ముకము ధరలో 25%ను (అప్పటికే డిపాజిట్ చేసిన ఇఎండి మొత్తముతో కలుపుకొని) అధీకృత అధికారికి చెల్లించవలెను మరియు విఫలమైనచో అంతకముందు చెల్లించిన డిపాజిట్ మరియు ఇఎండిని జప్తు చేస్తి ఆస్తిని తిరిగి అమ్ముబడును. **10)** అమ్ముకము ధరలో మిగిలిన మొత్తమును ఆస్తి అమ్ముకం ఖరారైన తేదీ నుండి 15 రోజులలోగా లేదా విజేత బిడ్డరు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు మధ్య కుదిరిన ప్రాతపూర్వక ఒప్పందము ద్వారా సమయమును పొడిగించుకొనవచ్చును. విఫలమైనచో సదరు ఆస్తిని తిరిగి అమ్మి మరియు విఫలమైన కొనుగోలుదారు ఆస్తిపై గల అన్ని హక్కులను కోల్పోవుదురు లేదా సదరు మొత్తములో భాగముగా అనంతరం అమ్ముబడును. **11)** సదరు అమ్ముకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని నిబంధనలకు లోబడియుండును. **12)** ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తిని **తేది: 13.06.2023**న **ఉ. 11.00 గంటల నుండి మ. 03.00 గంటల** వరకు తనిఖీ చేసుకోవచ్చును. ఏవైన ఫిర్యాదులు ఉన్నచో సంప్రదించవలసిన వివరములు: **శ్రీ జి. అప్పారావ్-సేల్ నంలు. 9489854054, 040-23204151. 13)** ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా నియమనిబంధనలలో ఏవైన మార్పులు మరియు/లేదా అన్ని లేదా ఏదైన ఆఫర్లను సేకరించుట లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. **14)** చట్టప్రకారం జిఎస్‌టి రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, అనుషంగిక ఖర్చులు మొ॥గు॥ వాటి కొరకు చెల్లించవలసిన ఫీజు/ఛార్జీలను విజేత బిడ్డరే భరించవలెను. ప్రభుత్వము మరియు ఇతర స్థానిక సంస్థలు/శాఖలు, విద్యుత్ బకాయిలు, నిర్వహణ బకాయిలు వంటివి చెల్లించవలసిన చట్టబద్ధ బకాయిలను బిడ్డరు ద్వారా మాత్రమే చెల్లించవలెను. **15)** అత్యధిక బిడ్డు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆమోదమునకు లోబడి యుండును. **16)** సెక్యూర్డ్ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ప్రకారం పైన తెలిపిన తేదీలోగా రావలసిన బకాయిల మొత్తం పూర్తిగా చెల్లించలేని యెడల మరియు SARFAESI యాక్ట్ క్రింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్ముకము కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారులకు ఈ నోటీసు 15 రోజుల నోటీసుగా జారీ చేయడమైనది.

తేది: 24.05.2023, సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్,
ప్రదేశం: హైదరాబాద్ **ASREC (ఇండియా) లిమిటెడ్,**

కోలాహలంగా కోచింగ్ సెంటర్లు

- **సివిల్స్‌లో ర్యాంకులు రావడంతో సంబురాలు**
- **ర్యాంక్‌లు సాధించిన అభ్యర్థులకు అభినందనలు**

మనతెలంగాణ/ ముషీరాబాద్ : యూపిఎస్సీ సివిల్స్ సర్వీస్ ఎగ్జామ్ 2022 ఫలితాలు విడుదల కావడంతో హైదరాబాద్ అశోక్‌నగర్ ప్రాంతంలో కోచింగ్ సెంటర్ల వద్ద కోలాహలం, విజయోత్సవ సంబురాలతో సందడి నెలకొంది. సివిల్స్ ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కోచింగ్ సెంటర్ల నిర్వాకులు ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో సత్కారం చేశారు. అశోక్‌నగర్‌లోని సివిల్, విష్ణు, లాఎక్స్‌లెన్స్, శరత్ చంద్ర, శిఖర తదితర ఐఏఎస్ అకాడమీల వద్ద ర్యాంకులు సాధించిన అభ్యర్థులతో కోలాహలంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురి ర్యాంకర్లను తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ల సిబ్బందితో పాటు ఇతర అభ్యర్థులు అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది సివిల్స్ పరీక్షల్లో తెలుగు అభ్యర్థులు తమ సత్తాను చాటుకోవడం పట్ల కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సివిల్స్ ఫలితాల్లో వివిధ ర్యాంకులు సాధించిన అభ్యర్థుల అభిప్రాయాలు వారి మాటాల్లోనే...

ఫలితం గురించి ఆలోచించలేదు

మాది హన్మకొండ. రాజస్థాన్ బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్ (సివిల్) 2021లో పూర్తి చేశాను. చిన్నప్పటి నుంచే సివిల్స్ చేయాలనే కల ఉంది. ఫస్ట్ ప్రయత్నంలోనే సివిల్స్ 40వ ర్యాంకు సాధించడం హ్యాపీగా ఉంది. వాస్తవా నికి నేను ప్రిలిమ్స్ కంప్లీట్ అవుతోందని అనుకోలేదు. అలాంటిది మెయిన్స్ పూర్తయి ఇంటర్వ్యూ కూడా సక్సెస్ చేయగలిగాను. నేనెప్పుడు చదివినా అసలు ఫలితం గురించి ఆలోచించలేదు. నాకున్న అ సైన్‌మెంట్ పూర్తి చేయడమే లక్ష్యంగా చదివాను. ప్రతిరోజూ 8 నుంచి 12 గంటలు చదివాను. అందులో ప్రొడక్టివిటీగా చదివాను. ప్రతి ఒక్కరూ ఫలితం గురించి ఆలోచించకుండా మన ముం దు లక్ష్యాన్ని పూర్తి చేయాలనే ఆలోచనతో చదివి తే బాగుంటుంది. మనల్నీ ఎప్పుడూ ఎంకరేజ్ చేసే వారి మధ్యనే ఉండేలా చూసుకోవాలి.

-శ్రీసాయి అర్షిత్, 40వ ర్యాంకర్

నా విజయం అమ్మకు అంకితం

నా పేరు రేవయ్య. మాది ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం తుంగడ గ్రామం. నాలుగేళ్ల వయస్సులోనే నాన్న మరణించాడు. అమ్మ ఇస్తారుబాయి మధ్యాహ్న భోజన పథకంలో వంట చేస్తోంది. ఆసిఫాబాద్ సోషల్ వెల్ఫేర్‌లో పదో త రగతి వరకూ, నాగోల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో ఇంటర్ పూర్తి చే శాను. ఐఐటీ మద్రాసు లో సీటు వస్తే చదువుకోవడానికి కూడా నాకు డబ్బులు లేకుండా ఉండే. కానీ అనేక మంది సహా యం చేయడం కారణంగా నేను ఐఐటీ పూర్తి చేశాను. ఆ తర్వాత ఓన్‌జీసీలో ఏడాదికి రూ.22 లక్షల ప్యాకెజీతో 5ఏళ్లు ఉద్యోగం చేశాను. లాస్ట్ ఇయర్ సివిల్స్ రాకపోవడంతో జాబ్‌కు రిజైన్ చే శాను. ఈ విజయం అమ్మకు, నా చదువుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అంకితం.

-డొంగ్రే రేవయ్య, 410వ ర్యాంకర్

ఫ్యామిలీ సపోర్ట్ వల్లనే సివిల్స్ సాధించా

మాది మంచిర్యాల జిల్లా సోమన్‌పల్లి. 2020లో ఎ న్‌ఐటీ వరంగల్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశా ను. 2021లో సివిల్స్ రా స్తే మెయిన్స్ క్లియర్ చేయకపోవడం వల్ల ఇంటర్వ్యూకు వెళ్లలేకపోయా. మా డాడీ సపోర్ట్ పూర్తి స్థాయిలో ఉంది. రెండో సారికే సివిల్స్ సాధించడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నాకు రెవెన్యూ సర్వీస్ వస్తోందని అనుకుంటున్నాను.

సాయికృష్ణ, 640వ ర్యాంక్

టిఎస్ బిపాస్ దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు జరిమానా

మనతెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న టిఎస్ బిపాస్ అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న అధికారులపై ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. ఇప్పటికే పురపాలక శాఖ పలు జిల్లాల అధికారులు టిఎస్ బిపాస్ కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించినందుకు జరిమానా విధిస్తున్నా అధికారులు నిర్లక్ష్యం మాత్రం వీడడం లేదు. 2022 సంవత్సరంలో 103 మంది అధికారులకు జరిమానా విధించగా, ప్రస్తుతం మరో 13 మంది అధికారులకు రూ. 1000ల నుంచి రూ.3 వేల వరకు జరిమానా విధిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. టిఎస్ బిపాస్ కింద వచ్చే దరఖాస్తులకు మరింత పారదర్శకంగా తీసుకొచ్చేలా ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లకు ఆ బాధ్యతలను అప్పగించింది. ఎప్పటికప్పుడు టిఎస్ బిపాస్ కింద వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌లు సైతం పర్యవేక్షించాలని సూచించింది.

గ్రూప్-1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ వాయిదా వేయాలంటూ పిటిషన్లు

విచారణకు స్వీకరించిన హైకోర్టు

మనతెలంగాణ/ హైదరాబాద్ : గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా చేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి